జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
శనివారం 14 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి -అర్బన్ ఎమ్మెల్యే





# నగరంలో.. అర్ధరాత్రులు మద్యం అమ్మకాలు

- శివారు ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సిట్టింగులు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు

ప్రజాజ్యోతి నిజామాబాద్

పతినిధి:నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మద్యం విక్రయాలు అర్ధరాత్రులు బహిరంగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం రాత్రి 10 దాటితే వైన్స్ లు, 12 గంటలకు బార్లు మూసివేయాలని ఆదేశాలు ఉన్నాయి. కానీ నగరంలోని కొన్ని బార్లలో రాత్రిళ్ళు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. నగర శివారులో బెల్ట్ షాపులలో తెల్లవారుజాము వరకు విక్రయాలు కొనసాగుతున్నాయి. మద్యం సీసా పై ఎమ్మార్పీ ధర కంటే డబుల్ ధరకు అమ్మకాలు జరుపుతున్నారు.



## వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు




## సంక్షేమ వసతి గృహాల్లో నేడు డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాలు

- వీ.సీ ద్వారా అధికారులతో ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్
- ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలి
- ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సంక్షేమ అధికారులకు ఆదేశం



# కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి -అర్బన్ ఎమ్మెల్యే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** రాజీవ్ గాంధీ ఆడిటోరియం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి %ఽ% షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని సంవత్సరం కాలం గడుస్తున్న తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలు ఆడిఆశలుగా మారుతున్నాయి కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు అన్నారు.కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాల పేరుతో ప్రజా ధనం వృధా చేయడం తప్ప రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమి లేదు అన్నారు, కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ తో తులం బంగారం ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని పేర్కొన్నారు.చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తున్నారు.అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 801మంది లబ్దిదారులకు 8,01,92,916 కోట్ల రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మగ్రహ దీక్ష గోడ ప్రతుల ఆవిష్కరణ




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** డిసెంబర్ 17న చలో ఇందిరా పార్క్ లోని ధర్నా చౌక్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం( టీపీయూఎస్ ఆధ్వర్యంలో ధర్మగ్రహ దీక్ష చేపడుతున్నట్లు, ఇందుకు సంబంధించి గోడప్రతులను మాణిక్ భండార్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భారతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అధికారం లోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటికీ పెండింగ్ లో పెట్టిన 4 డీఏలు,పెండింగ్ బిల్లులు విడుదల, పీఆర్సీ అమలు చేయాలని దశల వారీగా పాఠశాల,మండల,జిల్లా స్థాయి లో ఉద్యమం చేసిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. డిసెంబర్ 17న రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమం ఇందిరపార్క్ వద్ద హైదరాబాద్ లో చేపట్టనున్నట్లు, ఈ దీక్షకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని, మన హక్కుల సాధన కొరకు అడుగువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూస సురేందర్,రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి,కీర్తి సుదర్శన్,మండల బాధ్యులు దీప,వెంకటరమణ,ఉపాధ్యాయులు సరిత, రమాదేవి, రజని, నీరజ, శోభ,గంగాధర్,ప్రసన్న లక్ష్మి,అలివేణి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుడికి బ్యాగును అప్పగించిన రైల్వే పోలీసులు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:**నిజామాబాద్ నగరంలోని రైల్వేస్టేషన్లో ప్రయాణికుడు బ్యాగు మరిచిపోగా.. రైల్వే పోలీసులు తిరిగి అప్పగించారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయి నుంచి నిజామాబాద్కు వచ్చిన ప్రయాణికుడు మామిడాల నర్సయ్య ఉదయం 7 గంటల సమయంలో రైల్వేస్టేషన్లోనే బ్యాగు మరిచిపోయి వెళ్లిపోయాడు. బ్యాగులో ఉన్న ఏటీఎం ఆధారంగా వివరాలు తెలుసుకున్న రైల్వే పోలీసులు నర్సయ్యకు ఫోన్ చేశారు. బ్యాగులో రూ.1,08,500తో పాటు తులంన్నర బంగారు ఆభరణాలు ఉండగా ప్రయాణికుడు నర్సయ్యకు వాటిని అందజేశారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కుబేరుడు, కానిస్టేబుల్ సీనానాయక్, ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అర్ధరాత్రులు మద్యం అమ్మకాలు





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మద్యం విక్రయాలు అర్ధరాత్రులు బహిరంగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం రాత్రి 10 దాటితే వైన్స్ లు, 12 గంటలకు బార్లు మూసివేయాలని ఆదేశాలు ఉన్నాయి. కానీ నగరంలోని కొన్ని బార్లలో రాత్రిళ్ళు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. నగర శివారులో బెల్ట్ షాపులలో తెల్లవారుజాము వరకు విక్రయాలు కొనసాగుతున్నాయి. మద్యం సీసా పై ఎమ్మార్పీ ధర కంటే డబుల్ ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. యువకులు రాత్రి వేళల్లో బెల్టు షాపులలో మద్యం కొనుగోలు చేసి బహిరంగ ప్రదేశాల్లో సిట్టింగులు జరుపుతున్నారు. కొందరు బెల్టు షాప్ నిర్వాహకులు రాత్రిపూట సైతం సిట్టింగులు నిర్వహిస్తున్నారు.ఇదే అసరా చేసుకున్న యువత అర్ధరాత్రులు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. దుబ్బ ప్రాంతంలో గల ఓ వ్యక్తి 24 గంటల పాటు మద్యం విక్రయా లు చేస్తుండడం విశేషం. నగర శివారులోని సారంగాపూర్ ప్రాంతంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో 24 గంటల పాటు మద్యం అందుబాటులో ఉంటుంది. ఫోన్ కాల్ కొడితే చాలు రాత్రి ఏ సమయమైనా సరే మద్యం లభించడం జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు జిల్లా కేంద్రంలోనే ఇంత బహిరంగంగా అర్ధ రాత్రులు మద్యం విక్రయాలు జరుపుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. గతంలో నగరంలోని ఓ బిజీ గా ఉండే మార్కెట్ వద్ద గల బార్ లో యువకుల మధ్య ఘర్షణ జరుగగా వారిలో కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారి పై పోలీసులు కేసులు నమోదు చేసిన సదరు బార్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆ బార్ వద్ద రాత్రి 12 దాటితే ఆ రోడ్డు ఇరువైపులా వాహనాలతో బిజీగా మారిపోతుంది. ఇంతా జరుగుతున్నా స్థానిక పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. విశేషం ఏమిటంటే ఆ బార్ పోలీస్ స్టేషన్ కు కిలో మీటర్ దూరంలో ఉండడమే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్ధరాత్రులు మద్యం విక్రయాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మోహన్ బాబును అరెస్ట్ చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** జర్నలిస్టులపై దాడికి పాల్పడిన నటుడు మోహన్ బాబు వెంటనే అరెస్ట్ చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సాయిలు, కొట్టూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేశారు...

## దారి ఉందని అపార్ట్ మెంట్ బిల్డర్ మోసం
## ఆర్ కే ఆర్ అపార్ట్మెంట్స్ వాసుల ఆవేదన




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ కలెక్టరేట్ బైపాస్ రోడ్ లో గల ఆర్ కె ఆర్ అపార్ట్ మెంట్ కు బైపాస్ రోడ్డు నుండి దారి ఉందని నమ్మించి అపార్ట్ మెంట్ లోని ప్లాట్ లను అమ్మి బిల్డర్ మోసం చేశాడని ఆర్కే ఆర్ అపార్ట్ మెంట్ వాసులు ఆరోపించారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మామ రామ్ కిషన్ రావు తన అనుచర బలగంతో బెదిరిస్తూ అపార్ట్ మెంట్స్ వైపు ఉన్న ప్రధాన రోడ్డుని కబ్జా చేస్తున్నారని,ఇదేమిటని ప్రశ్నిస్తే అపార్ట్మెంట్ నివాసితుల పైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో నగేష్ అనే వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి ఇది తన వ్యక్తిగత విషయమని ఇందులో కవిత కుటుంబానికి వాళ్ల మామకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అతను చూపించిన డాక్యుమెంట్లలో అతనితో పాటు రాం కిషన్ రావు కొడుకు ,కోడలు,మరొక వ్యక్తి ఉన్నట్లు ఆధారాలు చూపించారు. రోడ్డు ఉందని నమ్మించి నాణ్యత లేకుండా అపార్ట్మెంట్లు నిర్మించి తమకు అప్పగించిన అటల్ బిల్డర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు ఆదెప్రవీణ్ ఆర్కేఆర్ అపార్ట్మెంట్స్ వాసులకు సంఘీభావం తెలుపుతూ కల్వకుంట్ల కుటుంబం కబ్జాలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అపార్ట్మెంట్స్ రోడ్డు విషయమై నిజామాబాద్ నగర మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గోపి,ప్రవీణ్ లతో పాటు ఆర్కేఆర్ అపార్ట్ మెంట్స్ లోని ప్లాట్స్ యజమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:**ఆరోగ్యం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కు అని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రూపొందించిన ఫ్యామిలీ హెల్త్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం 'ఆస్పత్రి హెల్త్కేర్డు' తీసుకురావడం అభినందనీయమన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ.. ఈ హెల్త్కేర్డు ఫ్యామిలీలో గరిష్టంగా నలుగురికి వర్తిస్తుందన్నారు. ఈ కార్డు ద్వారా డిస్కౌంట్లు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో వెంటనే అమలు చేయాలి

## - వెంకట స్వామి మాదిగ



**బోధన్,ప్రజాజ్యోతి డిసెంబర్ 13 :-** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జ్ వెంకటస్వామి డిమాండ్ శుక్రవారం బోధన్ మండలంలోని కోపర్గా గ్రామంలో మాదిగల సమావేశానికి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని,మాదిగల జనాభా నిష్పత్రి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలయ్యే వరకు ఎలాంటి నియామకాలు, నూతనంగా నోటిఫికేషన్లు ఇవ్వరాదని కోరారు.గత 30 సంవత్సరాల నుంచి మాదిగ సమాజం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులునేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరగని పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ రిజర్వేషన్లు దళితులలోని అన్ని వర్గాలకు అవకాశం రావడం లేదని అన్నారు.రిజర్వేషన్లు పొందటంలో వెనుకబడిన మాదిగ, మాదిగ ఉపకులాలు తమ హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయడంలో 1996లో ఏర్పాటు చేసిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ పూర్తి వివరాలతో ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు జరిగింది.వర్గీకరణ అమలుతో 2000 నుండి 2004 వరకు వెనకబడిన మాదిగ ఉపకులాలు లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు.కానీ రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని 2004లో సుప్రీంకోర్టు వర్గీకరణ చట్టాన్ని రద్దు చేసింది.ఎమ్మార్పీఎస్ పోరాటంతో 2007లో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణ అమలు చేయాలని సిపార్స్ చేయడం జరిగింది.దళితులలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ-మాదిగ ఉపకులాలు విద్య, ఉద్యోగ,రాజకీయ, సంక్షేమ రంగాలలో తీవ్రంగా నష్టపోయారన్నారు.వర్గీకరణను అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమండ్ చేశారు.జనవరి 27న లక్ష డప్పులు వేల గొంతుకలతో వర్గీకరణ అమలు చేస్తే స్వాగతం గా ర్యాలీని నిర్వహిస్తాం,లేదంటే అదే డప్పులతో వర్గీకరణ వ్యతిరేక శక్తుల చావు డప్పుగా ర్యాలీ తీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారీ భూమయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ బోధన్ మండల ఇంచార్జ్ గోనెవార్ మారుతి మాదిగ,కో ఇన్చార్జి తాడెం అబ్బయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు జాదవ్ ఫకిర నాయక్, తేడ్డోళ్ల విజయ్ కుమార్, రంజిత్,గంగాధర్, విజయ్,అవినాష్, వీరేశ్,సాయిలు,లక్ష్మి,మోగులాబాయి,తదితరులు పాల్గొన్నారు.

# బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభాపరీక్ష పత్రాల ఆవిష్కరణ.

**రెంజల్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి ):** శుక్రవారం రోజున నిర్వహించిన తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభ పరీక్ష పత్రాలను మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేఖర్, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సాయన్న, భూమయ్యప్ప, గంగాధర్, మాణిక్యం,చంద్రకళ,గంగాధర్, షబానా, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత మామపై అట్రాసిటీ కేసు నమోదు

## - ఇద్దరు అనుచరులపైనా




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:**ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మామ రాంకిషన్ రావు తో పాటు అతని అనుచరులపై నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అట్రాసిటీ కేసు నమోదు చేశారు. 2020లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు చిన్న కుమారుడు అరుణకుమార్ నుంచి ఫ్లాట్ నంబర్ 305 కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని బాధితుడు గోపి వెల్లడించారు.ప్రస్తుతం ఆ అపార్ట్మెంట్లో 30 ఫ్లాట్లు ఉన్నాయని 28 కుటుంబాలు నివాసముంటున్నారన్నారు.ఆ అపార్ట్మెంట్ కు ప్రధాన రహదారి నుంచి రోడ్డు ఉందని నమ్మించడంతో మరికొందరు ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్లో ఫ్లాట్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాంకిషన్ రావు అపార్ట్మెంట్ రోడ్ పై కన్ను వేసి అతని అనుచరులతో కలిసి రహదారిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. దానిని అపార్ట్మెంట్ వాసులు అడ్డుకున్నారన్నారు. రాంకిషన్ రావు తోపాటు అతని అనుచరులు చాలాసార్లు బెదిరించినా భయపడకపోవడంతో రాంకిషన్ రావు తన సహచరులతో కలిసి ఈ నెల 10వ తేదీన రోడ్డుపై ఇనుప గ్రిల్ చుట్టి రోడ్డుపై రేకులతో కప్పి రహదారికి అడ్డువేశారన్నారు.. మీరు అక్రమంగా భూమిని లాక్కొని రోడ్డును ఎందుకు మూసివేస్తున్నారంటూ ప్రశ్నించినందుకు రాంకిషన్ రావు ,అతని అనుచరులు సూదం రవి చందర్,నగేష్ తదితరులు గాదరి గోపిని బూతు మాటలు తిడుతూ దుర్భాషలాడుతూ తిట్టడమే కాకుండా కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ తతంగమంతా అపార్ట్మెంట్ లో నివాసముంటున్న వైష్ణవి,పద్మ,చందన,దేవేందర్ శ్రావణి తో పాటు గోపి భార్య అక్కడే ఉండి గమనించారు. గోపి వెంటనే డయల్ 100కు ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు అపార్ట్మెంట్ వద్దకు చేరుకొని అక్కడున్న వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వియ్యంకుడు,ఎమ్మెల్సీ కవిత మామ రామ్ కిషన్ రావు తో పాటు అతని అనుచరులు సూదం రవిచందర్,నగేష్ లపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ రూరల్ ఎస్సై ఆరిఫ్ తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాల్లో నేడు డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాలు

**- వీ.సీ ద్వారా అధికారులతో ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్**

**- ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలి**

**- ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సంక్షేమ అధికారులకు ఆదేశం**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, డిసెంబర్ 13 : ఈ నెల 14 తేదీన రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, స్కూళ్లలో ఈ కార్యక్రమమును పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఆర్డిఓ లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సాయంత్రం బాల్కొండ తహశీల్దార్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హాస్టల్ లలో 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జిల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు, వసతి గృహాలలోని విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు పాఠశాలల తనిఖీ, మధ్యాహ్నం 12.00 నుండి 12.30 గంటల వరకు విద్యార్థులతో ఇష్టాగోష్టి,సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.00 గంట వరకు కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరణ, హ్యాండ్ బుక్ విడుదల, ముఖ్య అతిథి ప్రసంగం, మధ్యాహ్నం 1.00 గంట నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా, శుభ్రతను పాటిస్తూ, నాణ్యమైన సరుకులు ఆహార పదార్థాలను వినియోగిస్తున్నారా అన్నది పరిశీలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలు గుర్తిస్తే వాటిని పొందుపరుస్తూ తనకు నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులతో పనులు చేయించకూడదని, ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అధికారి ఇకనుండి వారంలో కనీసం ఒకటి, రెండు సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమీక్షిస్తూ, ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియ పూర్తయ్యేలా వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వాస్తవ వివరాలను సేకరిస్తూ మొబైల్ యాప్ లో పొందుపరచాలని సూచించారు ప్రస్తుతం సేకరించే వివరాలు వచ్చే నాలుగేళ్ల పాటు ప్రభుత్వం పరిగణలోకి తీసుకోనున్నందున సర్వేను జాగ్రత్తగా నిర్వహిస్తూ దరఖాస్తుదారులకు సంబంధించిన పూర్తి వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్,
జిల్లా ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న గుట్ట తాండ గ్రామంలో ఉద్రిక్తత.

**రెంజల్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలోని వీరన్న తాండ గ్రామంలో శుక్రవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది.గురువారం రాత్రి గ్రామంలో ఒక వ్యక్తి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక కుటుంబ సభ్యులు రెడ్యానాయక్ అనే వ్యక్తిపై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రెడ్యానాయకును ఆసుపత్రికి తరలించినారు. చికిత్స పొందుతూ ఆయన మరణించారు. శుక్రవారం ఉదయం గ్రామంలోని మృతుడి బంధువులు ఆందోళన దిగాడంతో పరిస్థితులు ఉత్కంఠ భరితంగా మారాయి. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తమై బలగాలను మోహరించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు.



# వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు

- పారుదల శాఖ బలోపేతం కోసం సమూల ప్రక్షాళన
- శ్రీరాంసాగర్, నిజాంసాగర్ కు పూర్వవైభవం చేకూరుస్తాం
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- ఎస్సారెస్పీ ప్రాజెక్టు సందర్శన
- ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూడికతీత జరిపిస్తామని వెల్లడి
- ఎమ్మెల్యేలతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
**నిజామాబాద్, డిసెంబర్ 13** : వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎమ్మెల్యేలు పి.సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శ్రీరాంసాగర్ జలాశయం స్థితిగతులను అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఎస్సారెస్పీ ద్వారా గడిచిన ఐదేళ్లుగా వానాకాలం, యాసంగి సీజన్లలో ఆయకట్టు పరిధిలోని పది జిల్లాలలో ప్రతి ఏడాది సగటున 12.5 లక్షల ఎకరాలకు సాగు జలాలు అందించగలిగామని తెలిపారు. కాకతీయ, సరస్వతి, లక్ష్మీ కాలువల ద్వారా విడుదల చేస్తున్న సాగు, తాగునీటి వివరాలు, ఎస్సారెస్పీ ఆధారంగా ఎత్తిపోతల పథకాలకు అందుతున్న జలాలు తదితర అంశాలను మంత్రి చర్చించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం తీరుతెన్నులపై ఆరా తీశారు. ఎస్సారెస్పీ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టాలని, ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డిల అభ్యర్థన మేరకు ప్రాణహిత-చేవెళ్ల 21వ ప్యాకేజీ అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను కేటాయిస్తామని అన్నారు.

సమీక్ష అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని చారిత్రాత్మకమైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు పూర్వవైభవం చేకూరుస్తామని అన్నారు. 112 టీఎంసీల నీటి నిలువ కెపాసిటీ కలిగిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం ప్రస్తుతం 80 టీఎంసీలకు పడిపోయిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రపంచ స్థాయి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఎస్సారెస్పీలో పూడికతీత పనులు చేపట్టి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంపొందిస్తామని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు ఇరిగేషన్ శాఖలో సమూల ప్రక్షాళన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందులో భాగంగానే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోని నీటిపారుదల శాఖలో 700 మంది ఏ.ఈలను కొత్తగా నియమించామని, 1800 మంది లష్కర్లను పొరుగు సేవల పద్ధతిలో నియమించామని మంత్రి వివరించారు. మరో 1300 పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు లేఖ రాశామని తెలిపారు. గత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను అప్పుల రూపంలో తెచ్చి ప్రాజెక్టుల పేరిట వెచ్చించినప్పటికీ, రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మంత్రి ఆక్షేపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందిస్తూ రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా ఖర్చు పెట్టే ప్రతి పైసా రైతుకు మేలు చేకూర్చాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని మంత్రి ఉత్తంకుమార్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ద్వారా చుక్క నీటిని వినియోగించుకోకుండానే రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ లో రికార్డు స్థాయిలో 66.07 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి



పంట సాగు అయ్యిందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజకు కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. వచ్చే ఐదేళ్లు ప్రతి ఏటా ఖరీఫ్, యాసంగి సీజన్లలో సన్నాలకు 500 బోనస్ తప్పక చెల్లిస్తామని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని భరోసా కల్పించారు. సన్నాలలో ఏ రకం సన్న ధాన్య%ా

## పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:**
నిజామాబాద్ నగరంలో పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి బాధితులకు అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు. నగరంలోని రెండో టౌన్ పరిధిలో నలుగురు ఫోన్లు పోగొట్టుకోగా.. సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అందజేశామని ఎస్సై యాసీర్ అరాఫత్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించింది : కాసం వెంకటేశ్వర్లు



**బోధన్,ప్రజాజ్యోతి, డిసెంబర్ 13 :- కాంగ్రెస్** ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా పాలన విజయోత్సవాలను జరుపుకోవాలని విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు.కళ్యాణ లక్ష్మి పథకం లో ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల జాడేలేదని ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అల్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు,ప్రధాన కార్యదర్శి కందికట్ల వాసు, కౌన్సిలర్ వినోద్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గౌతమ్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్,సీనియర్ నాయకులు కందికట్ల రామచందర్,జడ్పిటిసి మేక విజయ సంతోష్ వివిధ మండలాల అధ్యక్షులు మనోహర్ గోపికృష్ణ,ఇం( దకరణ్, జిలకరి ప్రవీణ్, శ్రీనివాస్ వివిధ మోర్చా సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.